భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

3, జనవరి 2026, శనివారం | భారత్ సమాచార్

# కర్నూలు మిర్చి కోల్డ్ స్టోరేజీపై ఎంపీ వినతి




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా:** కర్నూలు జిల్లాకు చేరుకున్న రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు మార్కెట్ యార్డులో నిర్మించి నిరుపయోగంగా ఉన్న మిర్చి కోల్డ్ స్టోరేజీని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ కోరారు. నాలుగేళ్ల క్రితం నిర్మించినప్పటికీ ఇప్పటివరకు వినియోగంలోకి రాకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై పుల్లూరు టోల్ ప్లాజా వద్ద మంత్రి అచ్చెన్నాయుడికి వినతిపత్రం అందజేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

© 2026 Bharath Samachar